ఆచార్య బన్న అయిలయ్య
M.A. Ph.D
అధ్యక్షులు,
పాఠ్యనిర్ణాయక మండలి

తెలుగు విభాగం
కాకతీయ విశ్వవిద్యాలయం,
విద్యారణ్యపురి, వరంగల్-506 009

**Cell No:** 9949106968 **Email.** bannaailaiah@gmail.com

**PROGRAM SPECIFIC OUTCOMES**

# ఎం.ఏ తెలుగు (రెగ్యులర్) మొదటి సంవత్సరం
# మొదటి, రెండవ సెమిస్టర్

## పేపర్ -I:- ప్రాచీన సాహిత్యం

సమాజోద్భవమైనదే సాహిత్యం. అయా కాలాల్లో ప్రాదుర్భవించిన సాహిత్యానికి భూమిక సమాజమే. ఆయా కాలాల్లోని పరిపాలన, చారిత్రక పరిస్థితులు, సామాజిక జీవితం తెలుసుకుంటారు. ఆ జీవన యానం నుండి పుట్టుకొచ్చిన మతాలు, కళల గురించి తెలుసుకుంటారు.

ప్రాచీనసాహిత్యంలో ఇతిహాసాలు, పురాణాలు, మానవ జీవితాన్ని వ్యాఖ్యానించిన విధానాన్ని తెలుసుకుంటారు.

ఆ సాహిత్యమిచ్చే మంచి చెడుల విలువలను ఈ పాఠాలద్వారా విద్యార్థులు తెలుసుకుంటారు.

అట్లాగే ప్రక్రియా భేదాలను విశేషాలను గ్రహిస్తారు.

కవుల సృజనాత్మక ప్రతిభను, కావ్య విశేషాలను విద్యార్థులు తెలుసుకుంటారు.

## పేపర్-II:- తెలుగు సాహిత్య చరిత్ర

సాహిత్య చరిత్రను అధ్యయనం చేయడం వలన కాలక్రమేణా సాహిత్య సృజన ఎలా జరిగిందో విద్యార్థులు గ్రహిస్తారు.

కాలమే సాహిత్యాన్ని సృష్టించుకుంటుంది. కవులను తయారుచేసుకుంటుందనేది విద్యార్థులు తెలుసుకుంటారు.

ఒక క్రమ పద్ధతిలో దీన్ని చదువుకోవడం వలన విద్యార్థికి కాలిక స్పృహ, సాహిత్య జిజ్ఞాస పెరిగే అవకాశం ఉంది.

ఆయా యుగాల్లోని సాహిత్యం ఏ విలువలను బోధిస్తుందో విద్యార్థికి తెలుస్తుంది.

## పేపర్ - III:- వ్యాకరణం

ఇది శాస్త్రీయంగా ఉంటుంది. సూత్రబద్ధంగా ఉంటుందని ఇలా ఉండడం వల్లనే కావ్యాలు రాయడం, చదవడంలో ఒక పద్ధతి ఉంటుందని విద్యార్థి గ్రహిస్తాడు. నిరంతర పఠనం వలన చిరకాలం జ్ఞాపకం ఉంటుంది.

**పేపర్ IV:- సంస్కృతం**

భారతీయ భాషలకు తల్లిలాంటిది సంస్కృతం. భారతదేశానికి ప్రత్యేకతను, ఖ్యాతిని తెచ్చిపెట్టిన సాహిత్యమంతా సంస్కృతంలోనే ఉంది. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఉపపురాణాలు, కావ్య ప్రబంధాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయి. తరువాత అవి భారతీయ వివిధ రూపాల్లో తర్జుమా అయ్యాయని విద్యార్థి తెలుసుకుంటాడు.

సంస్కృతంలోని ఆది కవి వాల్మీకిని గూర్చి, వ్యాసుడి గూర్చి విద్యార్థి చదువుతాడు. ఆ తరువాత వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన కవులను దీనిలో విద్యార్థి గుర్తిస్తాడు.

శబ్ద స్వరూపం, శబ్దం మూలాలు, సంస్కృత వ్యాకరణం గురించి విద్యార్థికి పరిచయం కలుగుతుంది.

**పేపర్ V:- జానపద వాఙ్మయం**

జాతి జీవితమంతా జానపదంలోనే ఉందంటారు. రాయడం, చదవడం లేనప్పుడు మౌఖిక రూపంలోనే జానపదం ఉందని అది జాతి జీవితానికి దర్పణంలాంటిదని విద్యార్థి గ్రహిస్తాడు.

దీనిలో జానపదం నిర్వచనం, వర్గీకరణ, దాన్ని అధ్యయనం చేసే పద్ధతులను విద్యార్థి తెలుసుకుంటాడు.

జానపద సాహిత్యంలోని సిద్ధాంతాలనూ విద్యార్థి గ్రహిస్తాడు.

ఆధునిక శాస్త్రమైన మనోవిశ్లేషణ కోణం నుండి జానపదాన్ని విద్యార్థి అధ్యయనం చేస్తారు.

మౌఖికంగా ప్రచారంలో ఉన్న కథలను వివిధ వర్గాలు ప్రదర్శించే తీరును విద్యార్థి గ్రహిస్తాడు.

ఇతిహాస, పురాణంలోని కథలను జానపదుల పాటల రూపంలోకి మార్చుకొని, పాడుకొని తమ జీవితానికి వాటిని అన్వయించుకొనడాన్ని విద్యార్థి గుర్తిస్తాడు.

జానపద సాహిత్యమంతా చారిత్రక కాలం కంటే ముందునుండే ఉందనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకుంటారు.

పౌరాణిక కాలం జీవితాన్ని జానపదులే తరతరాలుగా ప్రచలితంగా ప్రచారంలో ఉంచుతున్నారనేది విద్యార్థి గ్రహిస్తారు.

**పేపర్ V:-బి- నవల**

నవల ఆధునిక ప్రక్రియ. దీనిలో నవలా ఆవిర్భావ వికాసాలతో పాటు నవలకు భూమికను కూడా అధ్యయనం చేస్తారు.

జీవితంలోని అనేక సంఘటనల సమూహ చిత్రణే నవలలోని సన్నివేశాలని విద్యార్థి గుర్తిసాడు.

చరిత్ర రచనలో స్థల కాలాలు మాత్రమే వాస్తవం.నవలలో కొన్ని సార్లు స్థలకాలాలతో పాటు మానవుల ప్రవర్తన, లక్షణాలు, సార్వకాలీనంగా ఎలా ఉంటాయో దీని ద్వారా విద్యార్థి తెలుసుకుంటాడు.

నవలలో దేశకాలాలను గుర్తించడం ఎలాగో, పాత్రల స్వభావాన్ని విశ్లేషించడం ఎలాగో విద్యార్థి నేర్చుకుంటాడు.

## PROGRAM SPECIFIC OUTCOMES

## ఎం.ఏ తెలుగు (రెగ్యులర్) రెండవ సంవత్సరం
## మూడవ, నాలుగవ సెమిస్టర్

**పేపర్-I:- ఆధునిక కవిత్వం**

సాహిత్యం వివిధ కాలాల్లోని జీవితాన్ని చిత్రిస్తుంది. ఆధునిక కాలంలోని, జీవితాన్ని చిత్రిస్తుంది. ఆధునిక సాహిత్యం ముఖ్యంగా కవిత్వం ఆవిర్భావ వికాస దశలను ఈ పేపర్ద్వారా విద్యార్థి తెలుసుకుంటాడు.

ఆధునికత అంటే ఏమిటి. అది కాలవాచియా లేదా విలువలకు సంబంధించినదా! అని నిగ్గు తేల్చుకుంటాడు.

ఆధునిక కవితా ధోరణులను కూడా అంతర్గతంగా విద్యార్థి గ్రహించగలుగుతాడు.

ఒక్కొక్క ధోరణిలోని ప్రత్యేకతలను విద్యార్థి తెలుసుకుంటాడు.

**పేపర్-II:- భారతీయ అలంకార శాస్త్రం**

సృజన సాహిత్య అలంకార సహితంగా ఉంటేనే పాఠకుడి హృదయంలో నిలిచిపోతుంది. సాధారణ రచన కంటే అలంకారయుతంగా ఉండే రచనే చిరకాలం మనగలుగుతుందని విద్యార్థులు గ్రహించగలుగుతారు. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు వచ్చిన కావ్యాలన్నీ అలంకారశాస్త్ర వెలుగులో అధ్యయనం చేయాలని విద్యార్థి ప్రయత్నిస్తాడు.

కావ్యానికి వివిధ కోణాలుంటాయి. వ్యంగ్యవచోరీతి కలిగిన కావ్యం ఉత్తమ కావ్యంగా విద్యార్థులు గ్రహించగలుగుతారు.

ముఖ్యంగా వచనానికి, కవిత్వానికి తేడాను విద్యార్థులు తెలుసుకుంటారు.

**పేపర్-III:- తెలంగాణ సాహిత్యం-కవిత్వం**

ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క సంస్కృతి ఉంటుంది. ఇది ప్రత్యేకమైంది. ఈ ప్రత్యేక పరిస్థితుల నుండే సాహిత్యం రూపుకడుతుందని విద్యార్థులు తెలుసుకుంటారు.

తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రత్యేకమైన సంస్కృతి ఉంది. ఈ ప్రాంత సాహిత్యం ఆవిర్భవించడానికి సాంస్కృతిక నేపథ్యం ఉంటుందని విద్యార్థులు గ్రహిస్తాడు.

ఇక్కడి భాష, సాహిత్య, ప్రధాన సాహిత్య స్రవంతికంటే భిన్నమైనది.

సంఘర్షణ, ఉద్యమం వివిధ రూపాల్లో నడుస్తుంటాయి. దాన్ని కవులు తమ కవిత్వానికి ఇతివృత్తంగా వస్తువుగా స్వీకరిస్తారని విద్యార్థులు గ్రహిస్తారు.

ఈ ప్రాంతంలో అనేక ప్రక్రియలు పరిఢవిల్లేలా గేయం/పాటకు ప్రత్యేకత ఉందని విద్యార్థులు తెలుసుకుంటారు.

ఇక్కడి భాష నాదమయమైనది. కవుల రచనల్లో అంతర్గతంగా ఇది ప్రతిఫలిస్తుందని విద్యార్థులు గమనిస్తారు.

1985-90 తరువాతనే ప్రాంతీయ సాహిత్యాల అధ్యయనం ప్రారంభమైనదని విద్యార్థులకు తెలుస్తుంది.

ఇది ప్రాంతీయ అస్తిత్వవాదం నుండి పుట్టిందని విద్యార్థులు తెలుసుకుంటారు.

**పేపర్-IV:-A- (ఐచ్ఛికం) మహిళా జీవితం-అధ్యయనం-సాహిత్యం**

ఇది అస్తిత్వవాద ఉద్యమం నుండి పురుడుపోసుకుంది. ప్రాంతం, జెండర్ తదితర అస్తిత్వ అధ్యయనం వలన సూక్ష్మ పరిశీలన జరుగుతుందని విద్యార్థులు గ్రహిస్తారు.

ఆకాశంలో సగం-అవనిలో సగం' అనేది స్త్రీల నినాదం. స్త్రీలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు అన్ని రంగాల్లో ఉండాలని పోరాడుతున్న కాలమని విద్యార్థులు గ్రహిస్తారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదలు నేటి వరకు మహిళా జీవితం అధ్యయనం-సాహిత్యం ఎంతో పుష్టిగా ఎదుగుతూ వచ్చిందని విద్యార్థులు గుర్తిస్తారు.

ప్రాచీన సాహిత్యంలో స్త్రీలు, ఆధునిక సాహిత్యంలో స్త్రీ స్థానం ఎలాగుందో ఈ పేపర్ అధ్యనం చేసి తరువాత విద్యార్థులు గుర్తించగలరు.

ఈ పేపర్‌ను అధ్యయనం చేసాక స్త్రీ అభ్యుదయం పట్ల విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఉంటారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతారు.

**పేపర్–IV:-B– ఐచ్ఛికం–బమ్మెర పోతన–ప్రత్యేక అధ్యయనం**

సంస్కృత భాగవతాన్ని తెలుగులోకి తెచ్చిన కవి బమ్మెర పోతన. తెలుగు దేశంలో మతంలోని వైరుధ్యాలను బేధాలను తొలగించే ప్రయత్నం చేసాడని విద్యార్థులు గ్రహిస్తారు.

తెలుగువారి సంస్కృతిని, వాతావరణాన్ని భాగవతంలో వర్ణించి చూసిన కవి పోతన. భక్తిలోని పారవశ్యం ఎలా ఉంటుందో తన కవిత్వం ద్వారా, వివిధ పాత్రల ద్వారా శిల్పీకరించిన కవి పోతన అని విద్యార్థులు గుర్తిస్తారు.

తెలుగు కవిత్వాన్ని సరళ సుందరంగా మందార మకరందాలతో తీర్చిదిద్దిన ఘనత పోతన దని విద్యార్థులు తెలుసుకుంటారు.

పోతనలోని భక్తిని రచనలోని వైశిష్ట్యాన్ని విద్యార్థులు ఈ పేపర్ ద్వారా గ్రహిస్తారు.

**పేపర్–IV:- C– ఐచ్ఛికం–గిరిజన విజ్ఞానం**

గిరిజనుల చరిత్ర, జీవన విధానం, సంస్కృతిని తెలిపేది గిరిజన విజ్ఞానం పేపరు.

ప్రాచీన సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావన ఎలా ఉందో ఈ పేపర్ ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారు.

గిరిజనులు ఎవరెవరో, వారిని ఏయే పేర్లతో పిలుస్తున్నామో ఈ పేపర్ తెలుపుతుంది.

ఒక్కొక్క గిరిజన జాతికి ఒక్కొక ప్రత్యేకమైన సంస్కృతి ఉంటుంది. దాని ప్రత్యేకతలు ఏమిటో దీన్ని అధ్యయనం చేయడం వలన తెలుస్తుంది.

గిరిజనులు విద్యావంతులయ్యాక వారి వారి సంస్కృతికి సంబంధించిన రచనలు వివిధ రూపాల్లో వెలువడినాయని తెలుసుకుంటారు.

**పేపర్–V:- A– ఆంధ్రుల చరిత్ర–సంస్కృతి**

తెలుగువారిని వివిధ రాజవంశాలు, వివిధ కాలాల్లో పాలించాయి. వారి పాలన ప్రజల జీవన సంస్కృతుల్లో మార్పును తెచ్చాయి.

వారి వారి పరిపాలనా కాలంలో విలసిల్లిన సాహిత్యం–సంస్కృతి వలన సమాజంలో వచ్చిన గుణాత్మకమైన మార్పులను విద్యార్థులు గ్రహించగలుగుతారు.

**పేపర్–V:- B– ప్రకార్య భాష–ప్రయోజనాత్మక భాష:**

ఈ పేపర్ అధ్యయనం చేయడం వలన గ్రాంథిక భాషనుండి వ్యవహారిక భాషలోకి తెలుగు సాహిత్యం ఎలా ఒదిగిపోయిందో తెలుస్తుంది.

వ్యవహారిక భాషోద్యమ కర్తలు గిడుగు, గురజాడల భాషాదృక్పథం తెలుసుకుంటారు. వీరి భాషా దృక్పథం సామాన్యుల నెందరినో కవులుగా రచయితలుగా తీర్చిదిద్దిందని తెలుసుకుంటారు.

నిత్యవ్యవహారంలో ప్రకార్యభాష ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో గుర్తిస్తారు.

నిరంతరం భాషను వాడుకోవడం వలన దీన్ని అభివృద్ధి చేసుకోవచ్చుననే వాస్తవాన్ని విద్యార్థులు తెలుసుకుంటారు.

**పేపర్–V:- C– శతకం–యక్షగానం**

ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు ఒక స్రవంతిగా ప్రవహిస్తున్న ఒకే ఒక ప్రక్రియ శతకం. దీన్ని ఒకప్పుడు అల్పకావ్యమని విమర్శకులు అన్నా అవి అన్ని యుగాల్లోను అభివృద్ధి చెందుతూనే ఉంది. సామాజిక సమస్యలను చిత్రించడంలో శతకం అన్ని కావ్యాల్లో ముందుందని గ్రహిస్తారు విద్యార్థులు.

యక్షగానం పౌరాణిక ఇతివృత్తాలను ఎంచుకొని గానయోగ్యంగా ఉంటుందని విద్యార్థులు గ్రహిస్తారు.

ఆయా కాలాల్లో వెలువడిన ఈ ప్రక్రియలకు భూమిక నాటి సామాజిక పరిస్థితులను విద్యార్థులు గ్రహించగలుగుతారు.

**పేపర్–II:- ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ**

సృజన సాహిత్యం విస్తృతంగా వెలువడాలంటే ఉత్తమ విమర్శకులుండాలి. విమర్శ లేకపోతే సాహిత్య ప్రయోజనమేమిటో విపులంగా తెలుసుకునే అవకాశం తక్కువ అని విద్యార్థులు తెలుసుకుంటారు.

వివిధ కాలల్లో విమర్శ వికాసంను, దానికి దోహదపడిన విమర్శకులను గురించి తెలుసుకుంటారు.

భవిష్యత్తులో విమర్శకులుగా ఎదిగే అవకాశం ఉంది.

**పేపర్–IV:- A–ఐచ్ఛికం: దళితవాద సాహిత్యం**

భారతదేశం మొట్టమొదటి సామాజిక లక్షణం కులం. కులాల సమూహమే భారతం. కులం నిచ్చెనమెట్లలాంటిది. ఒక మెట్టుకింద మరొక మెట్టు ఉన్నట్టు ఒక కులం కింద మరొక కులం ఉంటుంది. పైకిపోయిన కొలది గౌరవం ఎక్కువ. కిందికి వెళ్ళినా కొద్ది గౌరవం తక్కువ. ఈ ఎక్కువ తక్కువల తారతమ్యంలో సమానత్వం దెబ్బదిని, సౌభ్రాతృత్వం లేకుండా పోతుందని విద్యార్థులు గ్రహిస్తారు.

చాతుర్వర్ణ వ్యవస్థ భారతీయ అభివృద్ధికి గొడ్డలిపెట్టు అని విద్యార్థులు తెలుసుకుంటారు.

దీన్ని రూపుమాపడానికి సామాజిక విప్లవకారులు, సాహిత్యకారులెందరో నిర్విరామంగా కృషిచేస్తారని దీన్ని అధ్యయనం చేయడం వలన విద్యార్థులు గుర్తిస్తారు.

అట్లాగే వివిధ ప్రక్రియల్లో దళితవాదం ఎట్లాగుందో విద్యార్థులు అంచనా వేస్తారు.

**పేపర్–IV:- B–ఐచ్ఛికం: బి.సి వాదసాహిత్యం**

శారీరక శ్రమచేసే ఉత్పత్తి కులాలు బి.సి.లు కులవృత్తి ద్వారా జీవనం సాగించే వీరు లేకపోతే సమాజం ఇంత నాగరికంగా ఉండేదికాదు.

బి.సి. వాద సాహిత్యం అస్తిత్వవాద సాహిత్యంలో భాగమే. దీని ఆవిర్భావం గురించి, సమత కోసమే వారు చేసిన ఉద్యమాల గురించి దీనిలో విద్యార్థులు తెలుసుకుంటారు.

బి.సి. వాద సాహిత్య సృజనకు దోహదపడిన రచయితలు గూర్చి రచనల గూర్చి వీరు తెలుసుకుంటారు.

**పేపర్–IV:- C–ఐచ్ఛికం: పరిశోధనా విధానం**

పరిశోధన లేకపోతే నవ్యత ఉండదు. నాగరికత అభివృద్ధి చెందదు. నవ్యమైన ఆలోచనలు లేకపోతే సృజన కుంటుపడుతుంది. నూతన ఆవిష్కరణలు లేని ఏ రంగమైనా అభివృద్ధికి దూరంగా ఉంటుందని విద్యార్థులు గ్రహిస్తారు.

సాహిత్యంలో పరిశోధన చరిత్రను వికాసాన్ని దీనిలో విద్యార్థులు తెలుసుకుంటారు.

పరిశోధనకు కృషిచేసిన గొప్పవారి గురించి వారి కృషిని గురించి ఈ పేపర్‌ద్వారా తెలుసుకుంటారు.

ఈ పేపర్ అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులు భావి పరిశోధకులుగా ఎదిగి సాహిత్య రంగాన్ని సుసంపన్నం చేస్తారనే విశ్వాసం వారికి కలుగుతుంది.

**పేపర్–V:- B–ఐచ్ఛికం: నాటకం**

జీవితాన్ని ప్రతిబింబించేది నాటకం. నాటకం సర్వకళల సమాహారం. నాటకాన్ని చదవడం కంటే చూడడం ద్వారా విషయాన్ని సులభంగా అవగాహన చేసుకోవచ్చనే విషయాన్ని విద్యార్థులు గుర్తిస్తారు.

ఒక్కొక్క నాటకం ఒక్కొక్క జీవితాన్ని ప్రతిఫలిస్తుంది. సమాజ సంస్కరణకు,మార్పుకు దోహదం చేసేది నాటకం అని విద్యార్థి తెలుసుకుంటారు.

ఆచార్య బన్న అయిలయ్య
M.A. Ph.D
అధ్యక్షులు,
పాఠ్యనిర్ణాయక మండలి

తెలుగు విభాగం
కాకతీయ విశ్వవిద్యాలయం,
విద్యారణ్యపురి, వరంగల్-506 009

# ఎం.ఏ. తెలుగు చదవడం వలన ప్రయోజనం

## (COURSE OUTCOMES)

సమాజానికి-సాహిత్యానికి అవినాభావ సంబంధం ఉంటుంది. ఒక దానికొకటి ప్రేరణగా నిలిచి ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది.

వివిధ కాలాల్లో ప్రాదుర్భవించిన సమాజం ఆయాకాలాల్లో మానవ సంబంధాలు మానవీయ విలువలు పెంపొందించడానికి కృషి చేస్తాయి.

సమాజమెప్పుడు సమస్యలతో  సతమతమవుతుంది. ఆ సమస్యలను చూసి మానవాళి జీవితం నుండి పారిపోకుండా ఎదురు నిలిచి గెలిచేందుకు సాహిత్యం దోహదం చేస్తుంది.

ప్రక్రియ ఏదైనా రచయిత ఎవరైనా వారివారి నేపథ్యాల నుండే సాహిత్య సృజన చేస్తారు.ఆ వ్యక్తులు సమాజం అనే యూనిట్‌లో భాగస్వాములు వారి ప్రవర్తన, నడక, నడత సమాజాన్ని నిర్ధేశిస్తాయి. కనక మంచి రచన ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది.

దీన్ని అధ్యయనం చేసిన వారు ఏరంగంలో ఉన్నా మానవీయ కోణం కలిగి ఉంటారు. మానవసంబంధాల అభివృద్ధికి దోహదపడతారు.

శాంతి, సహనంతో సమాజం ఉండేలా కృషిచేస్తారు.

ఆచార్య బన్న అయిలయ్య
M.A. Ph.D
అధ్యక్షులు,
పాఠ్యనిర్ణాయక మండలి

తెలుగు విభాగం
కాకతీయ విశ్వవిద్యాలయం,
విద్యారణ్యపురి, వరంగల్-506 009

# ఎం.ఏ. తెలుగు చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

## (PROGRAM OUTCOMES)

గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకోసం ఐచ్ఛికం ఎంపికలో తెలుగును స్వీకరించినవాళ్ళు ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది.

సివిల్ సర్వీస్‌లో 'తెలుగు' లిటరేచర్‌ను ఎంపిక చేసుకున్నవారు ఎక్కువగా ఉద్యోగాలు పొందుతున్నారు.

విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా ఎంపికవుతున్నారు

డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో బోధకులుగా నియమించబడుతున్నారు.

స్కూల్ టీచర్ ఉద్యోగాల్లోను చక్కని అవకాశాలను తెలుగు లిటరేచర్ చదివిన వాళ్ళు పొందుతున్నారు.

ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మిడియా రంగాలలో ఎంపికవుతున్నారు

ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగాలు పొందుతున్నారు.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం - మొదటి సెమిస్టర్
## పాఠ్య ప్రణాళిక ( 2012-2013 నుండి)
### పేపర్ - I ప్రాచీన సాహిత్యం

సూచన: వ్రాత పరీక్షకు 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

REGISTRAR PESHI 4485 4/8/17 WGL-506009 AP

| | |
|---|---|
| యూనిట్ I | ప్రాచీన సాహిత్యం-నేపథ్యం (1100 నుండి 1450 వరకు) |
| యూనిట్ II | ఎ) చారిత్రక, రాజకీయ పరిస్థితులు - సామాజిక జీవితం,<br>బి) మతధోరణులు - కళలు |
| యూనిట్ III | సౌపర్ణాఖ్యానము, నన్నయ, ఆంధ్ర మహాభారతం,<br>ఆదిపర్వం, ద్వితీయాశ్వాసం (1నుండి 123 పద్యం వరకు) |
| యూనిట్ IV | కుచేలోపాఖ్యానం - పోతన, మహాభాగవతం - దశమస్కంధము<br>(957 నుండి 1030 పద్యం వరకు) |
| యూనిట్ V | మండోదరి హెచ్చరిక - విలాపం : రంగనాథరామాయణం - గోనబుద్ధారెడ్డి,<br>యుద్ధకాండము (అంగదుడు మండోదరిని రావణుడు వద్దకు ఈడ్చుకొనివచ్చుట - నుండి<br>ఉండుమునీవన్న నొండాడ వెఱచి, యుండెమండోదరి యుదరిలజ్జించి వరకు<br>మరియు మండోదరి మొదలగు రావణు భార్యలు శోకించుట నుండి రాముడు<br>విభీషణునోదార్చి రావణునకు బ్రేత కృత్యంబులు చేయించుట వరకు) |

## చదువుకోవల్సిన పుస్తకాలు

1. ఆంధ్రవాఙ్మయారంభదశ (ద్వితీయభాగం, నన్నయ భారతము)- దివాకర్లవేంకటావధాని
2. సహృదయ చక్రం - కోవెల సుప్రసన్నాచార్య
3. తెలుగు సాహిత్యం-మరోచూపు-సం॥ కె. కె. రంగనాథాచార్యులు
4. తెలుగు సాహిత్యం- చారిత్రక భూమిక - డి. చంద్రశేఖర్‌రెడ్డి
5. పోతన వైచిత్రి - కేతవరపు వేంకటరామకోటిశాస్త్రి
6. భాగవతోపన్యాసాలు- ఆంధ్రసారస్వత పరిషత్ ముద్రణ
7. పంచమి (వ్యాస సంపుటి) కట్టమంచి రామలింగారెడ్డి
8. గౌతమ వ్యాసములు - పింగళి లక్ష్మీకాంతం
9. నన్నయ భారతంలో ఉపమ- బి. రుక్మిణి
10. పోతన భాగవత సమాలోచనం - తెలుగు శాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రచురణ

Dean
Faculty of Arts
Kakatiya University
Warangal-506 009

HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం - మొదటి సెమిస్టర్
## పాఠ్య ప్రణాళిక ( 2012-2013 నుండి)

### పేపర్ - II తెలుగు సాహిత్య చరిత్ర

సూచన: వ్రాత పరీక్షకు 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్మెంట్: 20 మార్కులు

| | |
|---|---|
| యూనిట్ I | 1. చరిత్ర- సంస్కృతి - సాహిత్య చరిత్ర 2. సాహిత్య చరిత్రలు - యుగవిభజన<br>3. తెలంగాణా సాహిత్య చరిత్రలు |
| యూనిట్ II | ముంగిలి-సుంకిరెడ్డి నారాయణరెడ్డి బి) కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర-మలయశ్రీ |
| యూనిట్ III | 1. నన్నయ్య, తిక్కన 2. ఎర్రన, నన్నెచోడుడు 3. పాల్కురికి సోమన, నాచన సోమన |
| యూనిట్ IV | 1 పోతన, శ్రీనాధుడు 2. కొఱవి గోపరాజు, గౌరన<br>3. పిల్లలమర్రి పినవీరభద్రుడు, అన్నమయ్య |
| యూనిట్ V | 1. శ్రీకృష్ణదేవరాయలు, ధూర్జటి 2 పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు<br>3 మొల్ల, రామరాజభూషణుడు |

చదువుకోవల్సిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. | ఆంధ్ర కవుల చరిత్ర | - వీరేశలింగం పంతులు |
| 2 | సమగ్రాంధ్ర సాహిత్యం | - ఆరుద్ర |
| 3 | ఆంధ్రవాఙ్మయ చరిత్రము | - దివాకర్ల వేంకటావధాని |
| 4 | తెలుగుసాహిత్య చరిత్ర | -వెలమల సిమ్మన్న |
| 5 | ఆంధ్రుల చరిత్ర సంస్కృతి | - ఖండవల్లి లక్ష్మీరంజనం |
| 6 | ఆంధ్రుల సాంఘిక చరిత్ర | - సురవరం ప్రతాపరెడ్డి |
| 7 | భావుక సీమ | - కోవెల సుప్రసన్నాచార్య |
| 8 | తెలుగు సాహిత్య సమీక్ష | - జి. నాగయ్య |
| 9 | కొఱవి గోపరాజు సాహిత్య విశ్లేషణ | -అనుమాండ్ల భూమయ్య |
| 10 | ప్రాచీన సాహిత్యం - మహోచూపు | - కె. కాత్యాయనీ విద్మహే |

HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

## ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం - మొదటి సెమిస్టర్
## పాఠ్య ప్రణాళిక ( 2012-2013 నుండి)

### పేపర్ - III వ్యాకరణము

| | | |
|---|---|---|
| యూనిట్ I | 1. సంజ్ఞా పరిచ్ఛేదము | (బాలవ్యాకరణము) |
| | 2. సంధి పరిచ్ఛేదము | (బాలవ్యాకరణము) |
| యూనిట్ II | 1. తత్సమ పరిచ్ఛేదము | (బాలవ్యాకరణము) |
| | 2. ఆచ్ఛిక పరిచ్ఛేదము | (బాలవ్యాకరణము) |
| యూనిట్ III | 1. కారక పరిచ్ఛేదము | (బాలవ్యాకరణము) |
| | 2. సమాస పరిచ్ఛేదము | (బాలవ్యాకరణము) |
| యూనిట్ IV | సంజ్ఞాపరిచ్ఛేదం (ప్రౌఢవ్యాకరణం) | |
| యూనిట్ V | వాక్యపరిచ్ఛేదం (ప్రౌఢవ్యాకరణం) | |

<u>చదువుకోవల్సిన పుస్తకాలు</u>

1. బాల ప్రౌఢవ్యాకరణం - స్ఫూర్తిశ్రీ
2. రమణీయం -దువ్వూరి వేంకట రమణశాస్త్రి
3 బాలవ్యాకరణం - వికాసవ్యాఖ్య - బొడ్డుపల్లి పురుషోత్తం
4 బాలవ్యాకరణం-చిన్నసూరి - వంతరారామకృష్ణరావు, ఘంటాపథవ్యాఖ్య
5. ప్రౌఢవ్యాకరణం - బహుజనపల్లి సీతారామచార్యులు - వంతరారామకృష్ణరావు వ్యాఖ్య
6 బాల ప్రౌఢవ్యాకరణం - హరిశివకుమార్

HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం - మొదటి సెమిస్టర్
## పాఠ్య ప్రణాళిక ( 2012-2013 నుండి)

## పేపర్ - IV - సంస్కృతము

సూచన: వ్రాత పరీక్షకు : 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

యూనిట్ I — సంస్కృత కవుల పరిచయం - వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసు, శ్రీహర్షుడు

యూనిట్ II — మాఘుడు - భారవి - భర్తృహరి- కల్హణుడు

పాణిని - వరరుచి - పతంజలి - యాస్కుడు

యూనిట్ III — కుమార సంభవము - పంచమసర్గ - కాళిదాసు

యూనిట్ IV — 1 శబ్దములు: ధాతువులు ఎ) అజంత శబ్దములు -

రామ, హరి, శంభు, పితృ(పుంలింగ) రమా, మతి, గౌరీ, మాతృ (స్త్రీలింగ)

జ్ఞాన, వారి, మధు, ప్రత్యక్ (న.పుంలింగ)

2 హలంత శబ్దములు-జలముక్, భిషక్, మరుత్, రాజన్ సర్వనామములు:-

అస్మద్, యుష్మత్, తత్, ఏతన్

3. ధాతువులు (పరస్మైపది-లట్,లృట్, లఙ్,లోట్,విధి, లిఙరూపాలలో)

భూ, స్థా,తిష్ఠ, ఇచ్ఛ, పృచ్ఛ, లిఖ- పఠ, నృత్య, గమ్(గచ్ఛ్), దీవ్, కథయ, గణయ

యూనిట్ V — వ్యాకరణం -

1 స్వరసంధులు: సవర్ణ, గుణ, వృద్ధి,యణాదేశ, అయవా, దేశ సంధులు

2 హల్ సంధులు: శ్చుత్వ, ష్టుత్వ అనునాసిక, అనుస్వార, విసర్గ సంధులు

3. సమాసములు: తత్పురుష, కర్మధారయ, ద్విగు, బహువ్రీహి,

ద్వంద్వ,అవ్యయీభావ సమాసాలు

<u>చదువుకోవల్సిన పుస్తకాలు</u>

1. శబ్దమంజరి (ధాతుమంజరితోసహా)
2. సంస్కృతసాహిత్య చరిత్ర - ఎమ్ గోపాలరెడ్డి - సుజాతారెడ్డి
3. సంస్కృత వ్యాకరణం - దివాకర్ల వెంకటావధాని
4. కాళిదాసు కళావైభవం

V. [signature]
HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

[signature]
Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం - మొదటి సెమిస్టర్
## పాఠ్య ప్రణాళిక ( 2012-2013 నుండి)

### పేపర్ - V - జానపద వాఙ్మయం

సూచన: వ్రాత పరీక్షకు : 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

యూనిట్ - I
1. జానపద విజ్ఞానం - నిర్వచనం - వర్గీకరణ
2. జానపద సాహిత్యం - నిర్వచనం - వర్గీకరణ

యూనిట్ - II
1. జానపద సాహిత్యం అధ్యయనం - పద్ధతులు
ఎ) ఆవిర్భావ సిద్ధాంతాలు బి) నిర్మాణ సిద్ధాంతాలు
సి) మౌఖిక కథన విధానం డి) మనోవిశ్లేషణ

యూనిట్ - III
జానపద సాహిత్యం భాషావిశేషాలు-ఛందోరీతులు

యూనిట్ - IV
1. పటం కథలు, ఎ)కథాగానం - సందర్భం - వాతావరణం,
బి)ప్రదర్శన విధానం సి)కళాకారులు-పోషకులు
2. ఒగ్గుకథ ఎ)కథాగానం - సందర్భం - వాతావరణం
బి)ప్రదర్శన విధానం సి) కళాకారులు - పోషకులు

యూనిట్ - V
1జానపదగీతాలు - లక్షణాలు - రకాలు
ఎ)ఊర్మిళాదేవి నిద్ర-(స్త్రీల పౌరాణిక పాటలు,సం॥కృష్ణశ్రీ)
బి) బతుకమ్మ పాటలు (తెలంగాణా పల్లె పాటలు, సం॥ బి. రామరాజు)
సి) వ్యవసాయం పాట -కాముని పండుగపాట
(జానపదసాహిత్య సౌరభం, సం॥ ఆర్వీయస్ సుందరం, జి.యస్. మోహన్)
2. జానపద కథలు - లక్షణాలు - రకాలు
ఎ) సర్వాయి పాపారాయని కథ బి) సన్యాసమ్మకథ

చదువుకోవల్సిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. | జానపదగేయసాహిత్యం | - బిరుదురాజు రామరాజు |
| 2. | జానపదగేయాలు - సాంఘిక చరిత్ర | - బిరుదురాజు రామరాజు,నాయని కృష్ణకుమారి |
| 3 | ఆంధ్రుల జానపద విజ్ఞానం | - ఆర్వీయస్ సుందరం |
| 4. | జానపద విజ్ఞాన వ్యాసాలు | - నేదునూరి గంగాధరం |
| 5 | జానపద విజ్ఞానాధ్యయనం | - డా॥ జి. యస్. మోహన్ |
| 6 | తెలుగు జానపద సాహిత్యం - పురాగాథలు | - రావిప్రేమలత |
| 7 | జానపద కళారూపాలు | - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి |
| 8 | తెలుగు జానపద సాహిత్యము - స్త్రీల గేయములలో సంప్రదాయాలు, పి. వసుంధరారెడ్డి | |

HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం-రెండవసెమిస్టర్

పాఠ్య ప్రణాళిక (2012-2013 నుండి)

## పేపర్ -I ప్రాచీన సాహిత్యం

సూచన: వ్రాత పరీక్షకు : 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

| | |
|---|---|
| యూనిట్ I | ప్రాచీన సాహిత్య నేపధ్యం (1451నుండి 850 సంవత్సరం వరకు)<br>చారిత్రక, రాజకీయ పరిస్థితులు |
| యూనిట్ II | పాచీన సాహిత్య నేపధ్యం(1451నుండి1850సంవత్సరం వరకు)<br>మతధోరణులు-కళలు-సామాజిక జీవితం |
| యూనిట్ III | హంస దూత్యము : శ్రీనాథుడు, శృంగార నైషధము (1 నుండి 98 పద్యం వరకు) |
| యూనిట్ IV | స్వరోచి వివాహాలు-విహారాలు-విమర్శ:<br>అల్లసాని పెద్దన మనుచరిత్ర-షష్టాశ్వాసం(1నుండి123పద్యంవరకు) |
| యూనిట్ V | కిరాతుని వృత్తాంతం:రఘునాథనాయకుడు వాల్మీకి చరిత్రము-<br>ద్వితీయాశ్వాసం(71పద్యంనుండి ఆశ్వాసాంతగద్య వరకు) |

చదువుకోవల్సిన పుస్తకాలు

1. తెలుగు సాహిత్యం మరోచూపు -సం॥ కె. కె. రంగనాథాచార్యులు
2. తెలుగు సాహిత్యం చారిత్రక భూమిక - డి. చంద్రశేఖరరెడ్డి
3 ఒక రత్నం - ఒక మంత్రం - కేతవరపు వేంకట రామకోటిశాస్త్రి
4 అల్లసాని పెద్దన - పల్లాదుర్గయ్య
5 తరిగొండ వెంగమాంబ కృతులు - పరిశీలన - జె. కృష్ణమూర్తి
6 ప్రాచీన సాహిత్యం మరోచూపు -కాత్యాయనీ విద్మహే

HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం-రెండవసెమిస్టర్

పాఠ్య ప్రణాళిక (2012-2013 నుండి)

## పేపర్ - II తెలుగు సాహిత్య చరిత్ర

సూచన: వ్రాత పరీక్షకు : 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

| | |
|---|---|
| యూనిట్ I | 1. రఘునాథ నాయకుడు, చేమకూర వేంకటకవి |
| | 2. పొన్నగంటి తెలగన, కంకంటి పాపరాజు |
| యూనిట్ II | వేమన, రంగాజమ్మ - పరశురామపంతుల లింగమూర్తి వీరేశలింగం పంతులు |
| యూనిట్ III | తిరుపతి వేంకటకవులు - వేంకట పార్వతీశ్వర కవులు, గురజాడ అప్పారావు |
| | రాయప్రోలు సుబ్బారావు - ఉన్నవ లక్ష్మీనారాయణ |
| యూనిట్ IV | విశ్వనాథ సత్యనారాయణ - గుర్రం జాషువా, శ్రీరంగం శ్రీనివాసరావు |
| | వట్టికోట ఆళ్వారుస్వామి -దాశరథి కృష్ణమాచార్య |
| యూనిట్ V | 1. కాళోజి నారాయణరావు, గుంటూరు శేషేంద్రశర్మ |
| | 2. సి. నారాయణరెడ్డి, శివసాగర్ 3. కనపర్తి వరలక్ష్మమ్మ, కొండేపూడి నిర్మల |

<u>చదువుకోవల్సిన పుస్తకాలు</u>

1 తెలుగు సాహిత్య సమీక్ష - జి నాగయ్య

2. ఆంధ్ర కవితా సమీక్ష - కె.వి.ఆర్. నరసింహం

3. సంగ్రాంధ్ర సాహిత్య - ఆరుద్ర

4. తెలుగు సాహిత్య చరిత్ర - ముదిగంటి సుజాతారెడ్డి

5. దాశరథి కవితా సమాలోచన- హైమావతి

6. శేషేంద్ర కవితా సమాలోచన - పెన్నా శిరామకృష్ణ

7 సాహితీ కిరణాలు-బన్నఅయిలయ్య

8. ప్రాచీన సాహిత్యం - మరోచూపు - కె. కాత్యాయనీ విద్మహే

9. ప్రాంతీయచైతన్యం-తెలంగాణ సాహిత్యం-కాత్యాయనీ విద్మహే

10 ప్రజాకవి కాళోజి-సాహిత్య సమాలోచన-సం॥ఘంటా జలంధర్‌రెడ్డి

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం-రెండవసెమిస్టర్

పాఠ్య ప్రణాళిక (2012-2013 నుండి)

## పేపర్ - III భాషాచరిత్ర

సూచన: వ్రాత పరీక్షకు : 80 మార్కులు, ఇంటర్నల్ ఏసెస్‌మెంట్: 20 మార్కులు

యూనిట్ I 1. భాష - భాషోత్పత్తివాదాలు 2 భాషాకుటుంబాలు

యూనిట్ II 1. ధ్వనిశాస్త్రం ఎ) ఉచ్చారణ, ఉచ్చారణ అవయవాలు

బి) భాషాధ్వనులు - వర్గీకరణ 2 ధ్వని పరిణామం

యూనిట్ III 1. వర్ణము - వర్ణనిర్ణయ విధానం - స్థానీకరణ ప్రయత్నాలు 2. పదం - పదాంశం - సపదాంశం

యూనిట్ IV 1. అర్థ పరిణామం 2 సంఖ్యావాచకాలు , సర్వనామాలు - విశేషణాలు

యూనిట్ V 1. గ్రాంథిక వ్యావహారిక భాషావాదాలు

2 మాండలిక భాషలు - కారణాలు పరిధులు, ఆధునిక భాష - ప్రమాణికరణ

<u>చదువుకోవల్సిన పుస్తకాలు</u>

1. ఆంధ్రభాషా వికాసం- గంటిజోగి సోమయాజులు
2 తెలుగు భాషా చరిత్ర - సం॥ భద్రిరాజుకృష్ణమూర్తి
3 భాషాశాస్త్ర పరిచయం - బొడ్డుపల్లి పురుషోత్తం
4 ద్రావిడభాషలు - పరిశీలన- పి.యస్. సుబ్రహ్మణ్యం
5 తెలుగు భాషా చరిత్ర - వెలమల సిమ్మన్న
6 ఆధునిక భాషా శాస్త్రం - వెలమల సిమ్మన్న
7 తెలంగాణా శాసనాలు-సురవం ప్రతాపరెడ్డి
8. వ్యవహారిక భాషా వికాసం - బూదరాజు రాధాకృష్ణ

HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009.

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం-రెండవసెమిస్టర్

పాఠ్య ప్రణాళిక (2012-2013 నుండి)

## పేపర్ - IV - సంస్కృతము

సూచన: వ్రాత పరీక్షకు : 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

యూనిట్ I సంస్కృత నాటక సాహిత్య వికాసం

యూనిట్ II 1. భాసుడు, హర్షవర్ధనుడు, కాళిదాసు, అశ్వఘోషుడు, భవభూతి

2. శూద్రకుడు, విశాఖదత్తుడు, భట్టనారాయణుడు

యూనిట్ III సంస్కృత నాటక లక్షణాలు 1. నాటక లక్షణాలు- సమన్వయం

2. ఇతివృత్తనిర్వహణ 3. రసనిర్వహణ

యూనిట్ IV ఉత్తర రామ చరిత 1. పాత్రలు - పాత్ర చిత్రణ

2. తృతీయాంక ప్రాధాన్యం 3. భాస కాళిదాసుల ప్రభావం

యూనిట్ V కాదంబరి - బాణభట్టు

1 ఇతి వృత్తం 2 పాత్రలు - పాత్ర చిత్రణ 3 శైలి

<u>చదువుకోవల్సిన పుస్తకాలు</u>


1 సంస్కృత సాహిత్య చరిత్ర - ముదిగంటి గోపాలరెడ్డి, ముదిగంటి సుజాతారెడ్డి

2. నాటక విశ్లేషణ - కేతవరపు రామకోటి శాస్త్రి



HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - మొదటి సంవత్సరం-రెండవసెమిస్టర్

పాఠ్య ప్రణాళిక (2012-2013 నుండి)

## పేపర్ - V  నవల

సూచన: వ్రాత పరీక్షకు : 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

యూనిట్ - I 1. తెలుగు నవల ఆరంభ వికాసాలు

యూనిట్ - II 1. నవలలో అధ్యయనాంశాలు - సామాజిక రాజకీయార్థికనేపథ్యం

2 ఇతివృత్తం- దేశకాలాలు - పాత్రలు-పాత్ర చిత్రణ,శైలీ శిల్పాలు

యూనిట్ - III 1 చివరకు మిగిలేది - బుచ్చిబాబు 2. ఐశ్వర్యం - కొడవటిగంటి కుటుంబరావు

యూనిట్ - IV 1 అంపశయ్య - నవీన్ 2. సాంబయ్య చదువు -కాలువ మల్లయ్య

యూనిట్ - V 1 జానకి విముక్తి - రంగనాయకమ్మ 2. జగడం-బోయజంగయ్య

<u>చదువుకోవల్సిన పుస్తకాలు</u>


1. తెలుగు నవలా వికాసం - మొదలి నాగభూషణశర్మ
2. నవల స్వరూప స్వభావాలు - మాదిరాజు రంగారావు
3. నవలాశిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య
4. చివరకు మిగిలేది- మానసిక సామాజిక జీవన ప్రవంతి - నవలా విమర్శ
   - కె. కాత్యాయనీ విద్మహే
5. తెలుగు నవల చైతన్య ప్రవంతి - రామకృష్ణారావు
6. సాంఘిక నవల - కథాశిల్పం- మృణాళిని
7. ప్రాంతీయ చైతన్యం - తెలంగాణ సాహిత్యం - కె. కాత్యాయనీ విద్మహే
8. కాలువ మల్లయ్య నవలలు - సామాజిక చిత్రణ - బండి మల్లికార్జున్
9. జండర్ సమానత దిశగా సమాజం - సాహిత్యం - టి. జ్యోతిరాణిజ, కె. కాత్యాయనీ విద్మహే


HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

# ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - రెండవ సంవత్సరం - మూడవ సెమిస్టర్

పాఠ్య ప్రణాళిక ( 2013 - 2014 నుండి)

## పేపర్ - I ఆధునిక కవిత్వం

సూచన: వ్రాత పరీక్షకు 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

| | | | |
|---|---|---|---|
| యూనిట్ I | ఆధునికత నిర్వచనం-లక్షణాలు, ఆధునిక కవితా వికాసం(1900-1950) | | |
| యూనిట్ II | అధ్యయనానికి కొందరు కవులు - రాయప్రోలు, విశ్వనాథ-జాషువ-దువ్వూరి రామిరెడ్డి- నండూరి సుబ్బారావు | | |
| యూనిట్ III | ముత్యాల సరాలు | - | గురజాడ అప్పారావు |
| యూనిట్ IV | ఊర్వశి | - | కృష్ణశాస్త్రి |
| యూనిట్ V | మహా ప్రస్థానం | - | శ్రీ శ్రీ |

## చదువుకోవల్సిన పుస్తకాలు


1. నవ్యాంధ్ర సాహిత్య విధులు - కురుగంటి సీతారామయ్య
2. ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు-ప్రయోగములు- సి. నారాయణరెడ్డి
3. ఆధునికాంధ్ర కవితా సమీక్ష - కె.వి.ఆర్. నరసింహం
4. మహోదయం - కె.వి.రమణారెడ్డి
5. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు - సం. కె.కె.రంగనాధాచార్యులు
6. అభ్యుదయానంతర కవిత్వ ధోరణులు - సం. పేర్వారం జగన్నాధం
7. ఆధునిక కవితా వికాసం - కడియాల రామమోహన రామ్
8. ఆధునిక కవిత్వ సమాలోచనం - మాదిరాజు రంగారావు
9. కృష్ణశాస్త్రి కృతులు పరిశీలన - పిడమర్తి నిర్మలాదేవి
10. మహా ప్రస్తానం ... . - మాదిరాజు రంగారావు
11. విశ్వనాథ మార్గం - కోవెల సుప్రసన్న
12 నాలుగు ఆధునిక కావ్యాలు - ఒక పరిచయం - బన్న అయిలయ్య
13. రాయప్రోలు కవితా సమాలోచన - డా॥ చందూరి హైమావతి


HEAD
Department of Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-506009

Chairman
Board of Studies in Telugu
KAKATIYA UNIVERSITY
WARANGAL-A.P.

## ఎం.ఏ. తెలుగు (రెగ్యులర్) - రెండవ సంవత్సరం - మూడవ సెమిస్టర్

పాఠ్య ప్రణాళిక ( 2013 - 2014 నుండి)

### పేపర్ - II భారతీయ అలంకార శాస్త్రం

సూచన: వ్రాత పరీక్షకు 80 మార్కులు, ఇంటర్నల్ ఎసెస్‌మెంట్: 20 మార్కులు

యూనిట్ I 1) అలంకార శాస్త్రం - కావ్యశాస్త్రం- సాహిత్య శాస్త్రం సంబంధ భేదాలు

2) భారతీయ అలంకార శాస్త్రం - కావ్య స్వరూప స్వభావాలు

ఎ) కావ్య నిర్వచనాలు బి) కావ్య ప్రయోజనాలు

యూనిట్ II అలంకార శాస్త్ర వికాసం: ఎ) భరతుడు బి) భామహుడు

సి) రుయ్యకుడు డి) రూపగోస్వామి

యూనిట్ III 1. భారతీయ అలంకార శాస్త్ర సిద్ధాంతాలు:

ఎ) రససూత్రం - రససంఖ్య - రస ఉత్పత్తి వాదాలు

బి) అలంకార లక్షణం - వర్గీకరణ సి) రీతి నిర్వచనం - భేదాలు

